## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:52 | సోమవారం 15-09-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి

904 టీఎంసీలు కేటాయించేలా పట్టుబట్టాలి

నీటిపారుదల శాఖ నిపుణులు, న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి

నీటి వాటాల సాధనలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలిస్తుండటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తోపాటు పులిచింతలలోని జలవిద్యుత్తు ప్రాజెక్టులు మూతపడే ప్రమాదం ముంచుకొచ్చింది. తెలంగాణ తరఫున సరైన వాదనలు వినిపించేందుకు ఇదే మంచి అవకాశం. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ జారవిడవొద్దు. సీఏం రేవంత్‌రెడ్డి

అధికారులు, న్యాయ నిపుణుల సమీక్షలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన ఉత్తమ్

హైదరాబాద్: "కృష్ణాలో నికర, మిగులు, వరద జలాల్లో ఏవైనా సరే... తెలంగాణకు చెందాల్సిన వాటాలో చుక్క నీటిని కూడా వదులుకునేది లేదు. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరుతాం. ఇందుకోసం ట్రైబ్యునల్‌లో సమర్ధ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి" అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. పేజి 2లో ▶

## మహిళా సాధికారత కమిటీ సదస్సులో ఫలవంతమైన చర్చలు : ఎంపీ పురందేశ్వరి



తిరుపతి: చట్టసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సులో మొదటి రోజు ఫలవంతమైన చర్చలు జరిగాయని, ప్రారంభోత్సవం అనంతరం రెండు అంశాలపై చర్చించామని మహిళా సాధికారత పార్లమెంటరీ కమిటీ ఛైర్ పర్సన్ పురందేశ్వరి తెలిపారు. కేంద్రంతో పాటు వివిధ రాష్ట్రాలలో మహిళల కోసం కేటాయిస్తున్న నిధుల వినియోగం, డిజిటల్ సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించామన్నారు. పేజి 2లో ▶

## శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన తితిదే ఛైర్మన్, ఈవో



తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఇతర అధికారులతో కలిసి బీఆర్ నాయుడు ఆలయ మాడ వీధులను పరిశీలించారు. ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు బ్రహ్మాండంగా సాగుతున్నాయని తెలిపారు. 10 రోజుల్లో మిగిలిన పనులు పూర్తి చేస్తామన్నారు. తిరుమలంతా 35 ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రత్యేకమైన విద్యుత్తు, పుష్ప అలంకరణలు చేస్తున్నామన్నారు.




జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కీలక సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గురించి చర్చిస్తున్నారు. మంత్రులతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నియోజకవర్గ ఇంచార్జ్ కార్పొరేషన్ల చైర్మన్లు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. పేజి 2లో ▶

## హైదరాబాద్‌లో వర్షం.. రహదారులు జలమయం



హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ముషీరాబాద్, రామ్‌నగర్, తార్నాక, ఎల్బీనగర్, కాచిగూడ, కుషాయిగూడ, కాప్రా, కీసర తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయ్యాయి. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణం



రోజురోజుకు పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్‌ను అన్ని సౌకర్యాలతో నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బస్ స్టేషన్ డిజైన్లు

సీఎం చంద్రబాబుకు 5 మోడల్స్, మరింత అభివృద్ధి చేయాలని సూచన

రోజుకు లక్ష మంది రాకపోకలకు వీలుగా నిర్మాణం

కమర్షియల్ కాంప్లెక్స్, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లతో డిజైన్లు

హెలిపాడ్, రోప్ వే సౌకర్యాల ఏర్పాటుకు పరిశీలన

## ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత



- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- బాలికల రక్షణ, సాధికారతపై విజయవాడలో రాష్ట్ర స్థాయి సదస్సు
- బాల్య వివాహాలు, లైంగిక హింసపై గణాంకాలతో దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జస్టిస్ ఠాకూర్
- పోక్సో చట్టంపై పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు అవసరం: న్యాయమూర్తుల సూచన
- ఇంట్లో, పాఠశాలల్లో ఆడపిల్లలకు సురక్షిత వాతావరణం కల్పించాలి
- ఆడపిల్ల లేని ప్రపంచం నీరు లేని ప్రపంచం లాంటిది: జస్టిస్ వి. సుజాత

2లో

## తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణం



మొదటిపేజీ తరువాయి
బస్ బే, హెలిపాడ్ సౌకర్యం, రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు ఏర్పాటు చేయాలని, సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలు తీర్చుకునేలా చూడాలని అన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించతలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉండాలన్నారు. భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రికల్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతి బస్సుకు ఛార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని చెప్పారు. దీనికి సంబంధించి మొత్తం 5 మోడల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించి, వాటిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు కోసం స్టేక్‌హోల్డర్లతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లను ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచనలు చేశారు.

## తెలంగాణ వ్యాప్తంగా తనిఖీలు.. భారీగా పట్టుబడ్డ గంజాయి



హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ కేంద్రాలు, ముఠాలపై ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, పోలీసు బలగాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. రైళ్లు, పారిశ్రామిక వాడల్లో చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో 91 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రైళ్లలో గంజాయి సరఫరా చేస్తోన్న నలుగురిని, రైలులో గంజాయి తరలిస్తున్న మరో ముగ్గురిని అరెస్టు చేసి, వారి నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

వరంగల్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు చేయగా.. 32 కిలోల గంజాయి పట్టుబడింది. ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వరంగల్‌లో మరోచోట 214 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, సరఫరాదారుడిని అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా వాజేడులో 30 కిలోల గంజాయి పట్టుబడగా.. ఇద్దరిని అరెస్టు చేశారు. సంగారెడ్డిలో పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో అల్ప్రాజోలం తయారీ యూనిట్ గుట్టురట్టయింది. 270 గ్రాముల అల్ప్రాజోలం, 7.89కిలోల నోర్డాజీపమ్, రూ.16.31లక్షలు విలువైన డ్రగ్స్, పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.

## సీఎం రేవంత్ నివాసంలో కీలక సమావేశం.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై చర్చ..!

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కీలక సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హాజరయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గురించి చర్చిస్తున్నారు. మంత్రులతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నియోజకవర్గ ఇంచార్జ్ కార్పొరేషన్ల చైర్మన్లు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.

అభ్యర్థి ఎంపిక, ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా డిస్కస్ చేస్తున్నారు. నియోజకవర్గంలో పెండింగ్ పనులు, కొత్త సాంక్షన్స్, సంక్షేమ పథకాల పంపిణీ, ముస్లిం గ్రేవి యార్డ్?తో పాటు ఇతర అంశాలపై చర్చిస్తున్నారు. డివిజన్ల, బూత్ స్థాయిలో కార్యకర్తల పని తీరు, సమన్వయం వంటి అంశాల గురించి మాట్లాడుతున్నారు. టికెట్ కోసం తీవ్రమైన పోటీ నెలకొనడంతో.. ఆశావహుల పని తీరుపైన డిస్కస్ చేయనున్నట్లు సమాచారం.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు సీరియస్?గా తీసుకున్నాయి. అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని తిరిగి ఎలాగైనా నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుంటే.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నెగ్గి రాష్ట్రంలో తమ ప్రభుత్వానికి ప్రజాధరణ ఏ మాత్రం తగ్గలేదని ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్ ఇవ్వాలని అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. మరోవైపు.. గ్రేటర్?లో తమకు మంచి పట్టు ఉండటంతో జూబ్లీహిల్స్ గడ్డపై కాషాయ జెండా ఎగరేయ్యాలని బీజేపీ ప్రణాళికలు రచిస్తోంది. ఇదిలా ఉంటే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు దాదాపు బీఆర్ఎస్ అభ్యర్థి పేరు ఖరారైంది. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను బరిలోకి దించనున్నట్లు బీఆర్ఎస్ పరోక్షంగా సంకేతాలు ఇచ్చింది. ఈ తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కీలక సమావేశం నిర్వహిస్తుండటంతో అభ్యర్థి ఎంపికపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి
భారతదేశంలో ఒక ఆడపిల్లను సురక్షితమైన, అనుకూలమైన వాతావరణంలో రక్షించడం అనే అంశంపై రాష్ట్ర స్థాయి భాగస్వాముల సంప్రదింపుల సమావేశం–2025 ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**బాలికల రక్షణపై జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్ కీలక వ్యాఖ్యలు**

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్ మాట్లాడుతూ, చరిత్రలోకి వెళితే మహిళలు ఎన్నో కష్టాలు అనుభవించారని, సతీ సహగమనం వంటి ఆచారాలను రాజా రామ్ మోహన్ రాయ్ వంటి సంస్కర్తల కృషి వల్ల నిషేధించారని గుర్తుచేశారు. ఇప్పటికీ మహిళలపై వివక్ష పూర్తిగా తొలగిపోలేదని, అనేక కుటుంబాల్లో ఆడపిల్లను భారంలా చూస్తున్నారని అన్నారు. దీనివల్ల బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రపంచంలో 90 మిలియన్ల మంది పిల్లలు లైంగిక హింసను అనుభవిస్తున్నారని, ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది మహిళలు, పురుషులు బాల్యంలో అలాంటి హింసకు గురయ్యారని గణాంకాలను వెల్లడించారు.



నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం, పిల్లలపై జరిగే లైంగిక దాడుల్లో 90% కేసులు కుటుంబానికి తెలిసిన వారే చేస్తున్నారని, తల్లిదండ్రులు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యాశాఖ పోక్సో చట్టం గురించి 9, 10 తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, లేకపోతే వారు యుక్తవయసులో చేసిన పొరపాట్ల వల్ల జీవితాలను పాడు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

**పోలీసు అధికారులు, న్యాయ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి**

బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేవతి మోహితే దరే మాట్లాడుతూ, రాజ్యాంగం ఆర్టికల్ 39 ద్వారా ప్రతి బిడ్డకు గౌరవం, సమానత్వం, దోపిడీ నుండి రక్షణ కల్పించిందని, ఆర్టికల్ 15(3) ప్రత్యేకించి ఆడపిల్లలు, మహిళల కోసం రూపొందించబడిందని తెలిపారు.




బాలికలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం వంటివి సమర్థవంతంగా అమలు చేయాలని, పోలీసు అధికారులు, న్యాయ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. విద్య, నైపుణ్యాల అభివృద్ధి, నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా బాలికలను శక్తివంతం చేయాలని అన్నారు. బాలికను కాపాడటం అనేది ఎంపిక కాదని, ఇది రాజ్యాంగ, నైతిక, సామాజిక బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు.

**ఆడపిల్లల భద్రత, విద్యలో పెట్టుబడి: జస్టిస్ రావినాథ్ తిల్హారి**

జస్టిస్ రావినాథ్ తిల్హారి మాట్లాడుతూ, బాలికను సంరక్షించడం కుటుంబం లేదా ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదని, మనందరి సామూహిక నైతిక, రాజ్యాంగ కర్తవ్యమని తెలిపారు. ఒక సురక్షితమైన, విద్యావంతురాలైన బాలిక ఒక శక్తివంతమైన స్త్రీగా ఎదుగుతుందని, ఆమె కుటుంబాలను, సమాజాలను, దేశాన్ని మారుస్తుందని అన్నారు. ఆడపిల్లల రక్షణ ఒక దాతృత్వం కాదని, మన సమాజం, దేశం యొక్క పురోగతి, గౌరవంలో పెట్టుబడి అని పేర్కొన్నారు.

**ఆడపిల్లల ప్రాముఖ్యత: జస్టిస్ వి. సుజాత**

జస్టిస్ వి. సుజాత మాట్లాడుతూ, ఆడపిల్ల లేని ప్రపంచం నీరు లేని ప్రపంచం లాంటిదని అన్నారు. ఒక అమ్మాయికి విద్యను అందిస్తే ఒక తరానికి, ఒక దేశానికి విద్యను అందించినట్లవుతుందని ఆమె తెలిపారు. బాలికలు తమ చుట్టూ ఉన్న ప్రపంచానికి సమతుల్యతను తీసుకొస్తారని, ప్రతి ఆడపిల్లను రక్షించడం, శక్తివంతం చేయడం మనందరి సామూహిక బాధ్యత అని గుర్తుచేశారు. ఆడపిల్లను గౌరవించడం ఇంటి నుండే ప్రారంభం కావాలని, తల్లిదండ్రులు బాలురు, బాలికలను సమాన ప్రేమ, గౌరవం, అవకాశాలతో చూడాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుజాత, జస్టిస్ రావినాథ్ తిల్హారి, జస్టిస్ చల్ల గునరంజన్, వివిధ ప్రభుత్వ శాఖల అధిపతులు, ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తులు, ఇతర న్యాయాధికారులు, ఎన్జీవోలు, బాలికలు హాజరయ్యారు. బాలిక సంరక్షణ కోసం కావాల్సిన న్యాయపరమైన సేవలు, వివిధ అంశాలపై ఐఏఎస్, ఐపీఎస్, జువైనెల్ జస్టిస్ కమిటీ సభ్యులు చర్చలు నిర్వహించారు.

## వలపు వల.. యోగా గురు విలవిల




హైదరాబాద్: ఓ ముఠా హనీట్రాప్ చేసి యోగా గురువు నుంచి భారీగా డబ్బులు వసూలు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఓ వ్యక్తి యోగా ఆశ్రమం నిర్వహిస్తున్నారు. అనారోగ్యం పేరుతో ఇద్దరు మహిళలు ఆయన ఆశ్రమంలో చేరారు. కొన్నాళ్లుగా యోగా గురుతో సన్నిహితంగా మెలిగారు. వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు అతనికి తెలియకుండా వీడియోలు తీశారు. ఆ తర్వాత అమర్ అనే వ్యక్తి.. మహిళలతో సన్నిహితంగా ఉన్నప్పటి వీడియోలు చూపించి యోగా గురును బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టాడు. పలు దఫాలుగా రూ.50లక్షలు వసూలు చేశాడు. అంతటితో ఆగకుండా మరో

## ఈవెంట్స్ ఇండస్ట్రీతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధం: మంత్రి జూపల్లి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో ఈవెంట్స్ ఇండస్ట్రీ కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని అక్షయ్ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈవెంట్స్ ఇండస్ట్రీతో కలిసి పనిచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఈవెంట్స్ ఇండస్ట్రీ ద్వారా విదేశాలకు వెళ్లకుండానే తెలంగాణను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు అద్భుతమైన కేంద్రంగా మార్చవచ్చని మంత్రి చెప్పారు. రాజస్థాన్‌తో పోలిస్తే తెలంగాణలో గొప్ప చారిత్రక కట్టడాలు, సంస్కృతి, పురాతన ప్యాలెస్‌లు ఉన్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో రూ.కోట్లు ఖర్చు చేసే బదులు మన రాష్ట్రంలోనే ఆ వేడుకలు నిర్వహించుకోవడం ద్వారా పర్యాటక రంగానికి ఊతం ఇవ్వొచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సదస్సులో తెలంగాణ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ అధ్యక్షులు బలరాం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది

సికింద్రాబాద్: హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తుచేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర భాజపా నేతలు**

కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను రాష్ట్ర భాజపా నేతలు పరిశీలించారు.

# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "కృష్ణా జలాల్లో తెలంగాణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట, కరవు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప వేరే గత్యంతరం లేదనే విషయాన్ని ట్రైబ్యునల్ దృష్టికి బలంగా తీసుకెళ్లాలి.

నదీజలాల వాటాల పంపిణీ, సహజ న్యాయసూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కృష్ణాలో 904 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. అందుకనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలి.

ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణాపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించతలపెట్టిన, అసంపూర్తిగా ఉన్న, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రైబ్యునల్ ముందుంచాలి.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన న్యాయమైన వాటాలను సాధించకపోగా... ఏపీకి 512 టీఎంసీలను కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసింది.

పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ నాటి ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. ఈ నిర్లక్ష్య, ఉదాసీన వైఖరి కారణంగా ఏపీ కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిన విషయాన్ని ట్రైబ్యునల్‌కు వివరించాలి. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోలేదు.

శ్రీశైలం జలాశయం పూర్తిగా నిండకముందే... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 10 టీఎంసీల నీటిని ఇతర బేసిన్లకు తరలిస్తోంది. ఇందుకోసం కాలువల సామర్థ్యాన్ని పెంచుకుంటోంది. పట్టిసీమ తదితర ప్రాజెక్టుల నుంచి సైతం ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న తీరును ఆధారాలతో సహా ట్రైబ్యునల్‌కు నివేదించాలి" అని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

**బూర్గుల నిబద్ధత నేటితరానికి ఆదర్శం: సీఎం**

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బహుభాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆదివారం బూర్గుల వర్ధంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి బూర్గుల చట్టబద్ధత కల్పించి భూ సంస్కరణలకు నాంది పలికారన్నారు.

# ఘనంగా త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ఇంటింటి ప్రచారం.

- ఇందు ధర్మాన్ని ఆచరించండి ఆ ధర్మమే నిన్ను రక్షిస్తుంది.

**జనసముద్రం న్యూస్ 14 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండలం జీల్గుల గ్రామస్తుడు శ్రీరామోజు సతీష్ చారి మాట్లాడుతూ.. భీమదేవరపల్లి మండలం కట్కూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ఇంటింటి ప్రచారం ఘనంగా నిర్వహించబడింది అని త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో భగవద్గీత గ్రంథాల ప్రచార కార్యక్రమం లో గ్రామంలోని భక్తులకు దైవ గ్రంథాలను చూపిస్తూ గ్రంథాలను కొనుక్కొని అందులో ఉన్న జ్ఞానాన్ని తెలుసుకోవాలని తెలియజేస్తూ శ్రీకృష్ణ భగవానుడి




కి పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని చేయాలి అనే సందేశాన్ని అందించారు. దేవుడు అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనే భగవంతుడు. అలాంటి దైవస్వరూపుడు శ్రీకృష్ణుడు. ఆయననే పరమాత్మగా, దైవంగా అందరూ గుర్తించాలి. ప్రతి ఒక్కరూ దైవ జ్ఞానం తెలుసుకొని ఆచరించాలి. అదే మోక్షానికి దారి చూపుతుంది"ఈ ప్రచారం ద్వారా గ్రామ ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మికత, దైవ జ్ఞానం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి,రావుల తిరుపతి చారి,గోపికృష్ణ, రమేష్ చారి, కుమారస్వామి, సంతోష్ రావు, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, శ్రీదేవి, సరిత, ఆశ్రిత, రాధిక, చంద్రమ్మ, ప్రియాంక, అద్వితీయ, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారుతున్న బిజెపి కాంగ్రెస్ నాయకులు

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**
గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో ప్రముఖ పార్టీలైన కాంగ్రెస్ మరియు బీజేపీ నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీలో చేరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా వారిని బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, ఇతర పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువ నాయకులు:**
మధుకర్ రెడ్డి (బి జె పి)నాగరాజు(కాంగ్రెస్),, రాంప్రసాద్, అజయ్ కాంత్ రెడ్డి, మహేష్ యాదవ్(కాంగ్రెస్),, అనిల్(కాంగ్రెస్),, సుమన్, వికాస్, అఖిలేష్, భగత్, రవి, సన్నీ కుమార్, దినేష్ కుమార్, రంజన్, బిబిన్, సుధాం(బి జె పి) మల్లయ్య, వీర రాజు(కాంగ్రెస్),, పెద్దిరాజు(కాంగ్రెస్),, సత్తిబాబు(కాంగ్రెస్),, వంశీ, మనోజ్, మనోహర్, బబ్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, ప్రజాహితం కోసం పనిచేస్తున్నది. యువత భాగస్వామ్యం తో పార్టీ మరింత బలపడుతుంది. నేడు పార్టీలో చేరిన యువ నాయకులు గౌతమ్ నగర్ లో ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నాము" అన్నారు.

# 4 దశాబ్దాలుగా మానవ సేవే మాధవ సేవ గా రోటరీ క్లబ్ సేవలు....ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 14 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తా... రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తువస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.. నివారించే అంధత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉంది. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర



చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది,కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలి.. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం... ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త




ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్,,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, డా.వెంకటేశ్వర్ , డా.ధీరజ్, డా. విజయ్, కరవత్తుల భూమన్న, ఎన్నాకుల అశోక్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, కోలగని సత్యం, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పాలాజి సత్యం, శేఖర్, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో అప్లోడ్ చేసే టైం లో రూ. 70 వేలు మాయం

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 14 )ఎల్లారెడ్డిపేట**
సైబర్ నేరగాళ్ళతో అవాక్కైనా బాధితుడు ఓ వ్యక్తి తన ఫోటోను ఏఐ నానో బనానా లో అప్లోడ్ చేసే క్రమంలో తన బ్యాంకు ఖాతా నుండి డబ్బులు మాయమైన ఘటన చోటు చేసుకుంది. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గత రెండు మూడు రోజుల నుండి ట్రెండ్ లో ఉన్న ఏఐ జెమినీలో తన ఫోటోను అప్లోడ్ చేశాడు. తన ఫోటోను చూస్తూ సంబరపడ్డ కాసేపటికే తన అకౌంట్లో నుండి రూ.70 వేల డబ్బులు సైబర్ నేరగాళ్లు మాయం చేయడంతో నిరాశకు లోనయ్యాడు దీంతో బాధితుడు పోలీసులను సంప్రదించాడు.



# శంకర్ పల్లి లో పట్టపగలే దొంగతనాలు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి . మండల పరిధిలో వరుస దొంగతనాలు పట్టపగలే స్కూటీలో నుండి నగదు చోరీ. బ్యాంకులో డిపాజిట్ చెయ్యడానికి వచ్చిన ఒక వ్యక్తి 2.98 లక్షల రూపాయలు స్కూటీ లో పెట్టి బ్యాంక్. లోపలకి వెళ్లి వచ్చేసరికి స్కూటీ లోనుండి డబ్బులు మాయం సి సి కెమెరాలలో చెక్ చేయగా తెలియని ఇద్దరూ వ్యక్తులు బ్యాంక్ ముందు కాపు కాస్తూ బైక్ మీద ఒకరు. ఫోన్ మాట్లాడుతూ ఒకరు ఉండి వచ్చిన వ్యక్తిని గమనించి మరి డబ్బులు కొట్టేశారు



# ప్రకృతి వ్యవసాయం చేస్తే ప్రతి రైతు డాక్టరే.......

- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.....

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కేసముద్రం మండలం కాల్వల గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు ఘంట దామోదర్ రెడ్డినీ కలసిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.దామోదర్ రెడ్డి 19 సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ 6 రకాల పసుపు.కందులు.పెసర్లు.పల్లీలు పండిస్తున్నారు. వారు పండించిన పంటలు రుచి చూస్తే నేను నా చిన్నప్పుడు తిన్న రుచి ఉందని దైద వెంకన్న



అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ........ ఒక 25 సంవత్సరాల క్రితం ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసినప్పుడు అనాడు ఏ ఒక్కరికి కూడ ఇప్పుడు ఉన్న రకరకాల వ్యాధులు వారికి (తెలియదు)రాలేదని చెప్పారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మళ్ళీ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తే ప్రతి రైతు డాక్టరే అని ఎందుకంటే దామోదర్ రెడ్డి పండించిన పంటలు ఒక్కసారి మీరు తెచ్చుకొని వాటిని వాడినట్లు అయితే మీకు ఎలాంటి వ్యాధులు రావని అన్నారు.మానవుని ప్రాణాలను ప్రవేటు హాస్పిటల్ నుంచి రక్షించు కోవాలి అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునీ ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా అమలు చెయ్యాలని ప్రభుత్వాలను కోరారు. ప్రకృతి వ్యవసాయనికి నీరు తక్కువగా అవసరం ఉంటుంది అలాగే రైతులు ఎక్కువగా అంతర్గత పంటల సాగుకు కృషి చేస్తే ఏ రైతుకు నష్టం కలగదని తెలిపారు.ఒక ఎకరంలో 20 రకాల పంటలు పండియా వచ్చని వివరించారు. ప్రకృతి వ్యవసాయం సాగు పై ప్రతి గ్రామంలో నిరంతరం సదస్సులు పెట్టి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉన్న వారితో శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వాలను కోరారు.

# తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్

- జిల్లా ఉపాధ్యక్షులుగా బుక్కా శంకర్ రావు
- టీజేయు సిరోలు మండల అధ్యక్షుడుగా పెద్దోజి శ్రీనివాస చారి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**



మహబూబాబాద్ జిల్లా లో నూతనంగా నియమించడం జరిగింది తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పోతుల దిలీప్ యాదవ్ వారికి శాలువా కప్పి నియమాక పత్రాన్ని అందజేశారు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పోతుల దిలీప్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిగా నిలవాలన్నారు నిజాన్ని నిర్భయంగా రాయాలి జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా టీజేయు యూనియన్ తరపున తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జర్నలిస్టుల అందరి కోసం పోరాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల పక్షాన నిలబడుతున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అని అన్నారు

# గాలి వానలకు పడిపోయిన మొక్కజొన్న చేనులను పరిశీలించిన

- బయ్యారం సింగిల్ విండో చైర్మన్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ తహసీల్దార్ ఎంపీడీవో

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో జగన్నావుపేట, రెడ్యాతండా,భీమ్లాతండా, బోటితండా, అల్లిగూడెం, పందిపంపుల, కొయ్యగూడెం, కొత్తూరు ఇతర గ్రామల పరిధిలో గత మూడు రోజులగా కురిసిన భారీ గాలి వానలకు మొక్కజొన్న చేనులు పడిపోయి రైతులకు తీవ్ర నష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య నష్టపోయిన రైతులకు భరోసా కల్పించాలని పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్, మండల అధికారులకు ఆదేశాల జారీ చేశారు. వారి ఆదేశాల మేరకు తండాలోనే పడిపోయిన మొక్కజొన్న చేనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మొక్కజొన్న రైతులు ఎవరు అధైర్య పడోద్దని, ప్రభుత్వం నుండి తగిన నష్టపరిహారం ఇప్పిస్తామని వారికి భరోసా కల్పించారు. అనంతరం మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిన్న రాత్రి భీమ్లతండ కొత్తూరు రహదారి మధ్య ఉన్న కల్వర్ట్ రోడ్డు కూలిపోయింది దీంతో అటువైపు పూర్తిగా ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పిఎసిఎస్ చైర్మన్ శ్రీ మూల మధుకర్ రెడ్డి



గారు, ఏఎంసి వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు మండల తాహసిల్దార్ నాగరాజు మరియు ఎంపీడీవో కూలిపోయిన రోడ్డును సందర్శించి వెంటనే మరమ్మతులు చేయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నూతనంగా రామచంద్రపురం గ్రామంలో ఈ రోజు పిఎసిఎస్ ఎరువుల సబ్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బయ్యారం తాహసిల్దార్, ఎంపీడీవో, సీఐ ఎస్ఐ సమక్షంలో మోట్లతిమ్మాపురం గ్రామం రైతులకు 111 యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరిగింది. దాంతోపాటు బయ్యారం, గంధంపల్లి ఎరువుల సబ్ సెంటర్లను పరిశీలించి రైతులకు సకాలంలో యూరియా పంపిణీకి కృషి చేశారు.అనంతరం బయ్యారం మండల కేంద్రానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు చెన్నబోయిన అచ్చయ్య గారు ఈరోజు అర్ధరాత్రి 12:30 గంటలకు మరణించారు. ఆ విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడికి చేరుకొని వారి భౌతిక కాయాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, గుగులోత్ కిషన్ నాయక్, కొండ లక్ష్మి, బోడ రమేష్,బానోత్ నాగరాజు,మూడు వీరన్న, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిపాడు వీఆర్వో ఎస్ ఎస్ వి ప్రసాద్ కన్నుమూత

**గన్నవరం నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ )**
ఉంగుటూరు, సెప్టెంబర్ 14 కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు గ్రామ రెవెన్యూ అధికారి అయిన ఎస్ ఎస్ వి ప్రసాద్ ఈరోజు ఉదయం అకాల మరణం చెంది ఉన్నారు ఆయన స్వగ్రామమైన బందరు కోట నందు ఉంగుటూరు మండల తహసీల్దారు విమల కుమారి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గ్రామ రెవెన్యూ అధికారులు వి ఆర్ ఏ లు తదితరులు నివాళులర్పించి శాంతి చేకూరాలని కోరారు.



# గురుకుల సైనిక పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్ కార్యక్రమం

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్, రుక్మాపూర్ లో సెప్టెంబర్14 హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని " హిందీ దివాస్ " ఘనంగా జరుపుకున్నారు. హిందీ భాష యొక్క ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపాల్ కాళహస్తి, హిందీ టీచర్ శేఖర్ మరియు విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. కాళహస్తి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రివల్యూ షనరి విలీనం.

- ప్రతిఘటనా పోరాటాలను కొనసాగిద్దాం...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో రెండు విప్లవ సంస్థల విలీనం సందర్భంగా బయ్యారంలో జరిగిన ప్రెస్ మీట్ లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రెవల్యూషనరీ తెలంగాణ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ కే.అనంత రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ.. భారత దేశంలో అనేక అసమానతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా ఆకలి, పేదరికం, నిరుద్యోగం తాండవిస్తుంది. దేశంలో 140 కోట్లకు పైగా ప్రజలు జీవిస్తున్నారు. భారత దేశం ఒక విభిన్నమైనటువంటి దేశం. దేశంలో అనేక మతాలు, కులాలు, సాంప్రదాయాలు, భాషలు, సంస్కృతులు కలిగి ఉన్నాయి. భారతదేశంలో నూటికి 70% పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశ పాలకులు ప్రజలపై కొనసాగిస్తున్న నిరంకుశ పాలన, దమనకాండకి వ్యతిరేకంగా అనేక ప్రజా పోరాటాలు ముందుకు వచ్చాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నగ్జల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, ప్రతిఘటన పోరాటాలు ఇలా అనేక ఉద్యమాలు వచ్చాయి. ప్రధానంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలల్లో గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో విప్లవ కారుల నాయకత్వంలో అనేక ఉద్యమాలు అధిక వడ్డీలు, ఖండ మానిలకు, వ్యతిరేకంగా పాలేర్ల సమస్యలు, వెట్టి చాకిరిని వ్యతిరేకిస్తూ ఉద్యమాలు వచ్చాయి. ఏజెన్సీ ప్రాంతం ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలను, ఇతర పేదలను సమీకరించి 10 లక్షల ఎకరాలకు పైగా పోడు భూములను కొట్టించి ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర విప్లవకారులకు ఉన్నది. భూస్వాములకు, పెత్తందారులకు, వ్యతిరేకంగా వెట్టి చాకిరి నిర్మూలన అరికట్టి భూస్వాముల, ప్రభుత్వ భూములను, ప్రజలకు పంచిపెట్టడం జరిగింది. ఈ పోరాట కాలంలో అనేకమంది. విప్లవకారులు అమరత్వం పొందారు. ప్రజలపై పాలకులు, పాలకవర్గ సాయుధ బలగాలు అనేక దాడులకు పాల్పడుతున్న క్రమంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడాల్సిన విప్లవకారులు కొందరు పార్లమెంటరీ పంథా వైపు ప్రయాణం చేయాలని రివిజనిస్టు, మితవాద ఆలోచనలతో ప్రతిఘటన పోరాటాలకు తిలోదకాలు ఇచ్చారు అని వారు అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రాజకీయాలను బలపరిచిన విప్లవకారులు ఈ దేశంలో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం




కావాలంటే ప్రజలను సమీకరించి ప్రతిఘటనా పోరాటాలు తప్ప మరో మార్గం లేదు అని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ, అమిత్ షా లు, దేశ వనరులు, సంపదలు, పిడికెడు మంది కార్పొరేట్ శక్తులకు ముఖ్యంగా ఆదాని, అంబానీ లాంటి వాళ్లకు, దోచి పెట్టడానికే కగార్ పేరుతో మధ్యభారతంలో ఆదివాసీలు, మావోయిస్టులపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే 600 మందికి పైగా చనిపోయారు. నరేంద్ర మోడీ, అమిత్ షా లు తక్షణమే ఆదివాసీలు మావోయిస్టులపై జరుపుతున్న మారణకాండను ఆపాలని, కగార్ పేరుతో జరిగే మారణ హోమాన్ని నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. కామ్రేడ్ పెద్ద చంద్రన్న ప్రతిఘటనా పోరాటం పేరుతో ప్రజలను , కార్యకర్తలను, విప్లవ శ్రేణులను మోసం చేస్తూ ప్రతిఘటనా పోరాటపంథా, కర్తవ్యాలను ఆచరణలో అమలు చేయకుండా గాలికి వదిలి వేయడం జరిగింది. పెద్ద చంద్రన్న ప్రతిఘటనా పోరాటం పేరుతో అవినీతి, అక్రమ ఆస్తులకు పాల్పడుతూ కోట్ల రూపాయల ఆస్తులను కూడేసి బంధువులకు అప్పజెప్పడం చేశాడని. ఇది పార్టీలో పెద్ద చర్చనీయంగా దారి తీశాయి. చంద్రన్న అవినీతి అక్రమ ఆస్తులను నిలదీసి అడిగిన కార్యకర్తలను, నాయకులను అంత మోదించాలనే స్థాయికి చంద్రన్న దిగజారాడు. దీనిలో భాగమే నాదేండ్ల బ్రహ్మయ్య హత్య గుంటూరు జిల్లాల్లో జరిగిందని అన్నారు. చంద్రన్నలో మార్పు వస్తుందని ఇంతకాలం ఓపికతో చూసాము కానీ తనలో ఎలాంటి మార్పు రాకపోగా అవినీతి అక్రమ ఆస్తులతో పాటు నిరంకుశ, పెత్తందారీ ధోరణులు ఎక్కువ అయినాయి. ఉమ్మడి న్యూ డెమోక్రసీలో 30 సంవత్సరాలకు పైగా రివిజనిజం, మితవాదంకు, అవకాశవాదంకు, వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసి 2013లో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాట పంథాను పురోగమింప చేద్దాం అని చెప్తే చంద్రన్న మాటలను నమ్మి తనతో వెళ్ళాము. చంద్రన్న ప్రతిఘటనా పోరాట కర్తవ్యాలు అమలు చేయించని మూలంగా చాలామంది పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ నుండి వెళ్లిపోయారు. 2013లో పార్టీ చీలిన సమయంలో దళాలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు మెజార్టీగా చంద్రన్న వైపు వచ్చాయి. ప్రతిఘటనా పోరాట దళాలు ఇచ్చిన ఇంటర్వ్యూలు ప్రజలకు, విప్లవ శ్రేణులకు, ప్రజాస్వామిక వాదులకు, మేధావులకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. కానీ నేడు చంద్రన్న వెనక పిడికెడు మంది తప్ప ఎవ్వరు లేని పరిస్థితి ఉంది. కారణం చంద్రన్న విప్లవ కర్తవ్యాలు అమలు చేయకపోవడం, పార్టీ విస్తరణకు సమయం కేటాయించకుండా విప్లవ యేతర పనులకు సమయం కేటాయించడం జరుగుతుంది. అందుకే మెజార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రన్నను వీడి వెళ్లారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రాజకీయాలను, ప్రతిఘటన పోరాట పంథాను, కార్యక్రమం, పంథాను అమలు చేస్తూ ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రివల్యూ షనరి పార్టీలు 2025 ఆగస్టు 29, సెప్టెంబర్ 7,8 తేదీలలో విలీన చర్చలు రెండు రాష్ట్ర కమిటీల ప్రతినిధుల మధ్య సుదీర్ఘంగా జరిగాయి. ఈ రెండు విప్లవ సంస్థలు ఒకే విప్లవ సంస్థగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీగా కొనసాగాలని, నిరంతరం ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం, ఉద్యమించాలని నిర్ణయించుకొని విలీనం కావడం జరిగింది. దేశంలో పాలకులు కొనసాగిస్తున్న అక్రమాలకు, దౌర్జన్యాలకు, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ప్రతిఘటన పోరాటాలు సాగించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే నిజమైన విప్లవకారులు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉన్నది అని వారు అన్నారు. ఈ విలీనం సందర్భంగా 2025 సెప్టెంబర్ 24న బయ్యారం లో జరిగే. రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పోమ్మయ్య. కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా. ఖమ్మం జిల్లా కార్యదర్శి పోలూరి శ్రీనివాస్.ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్. ఏఐకేఎంఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బాణాల వెంకట్ రెడ్డి. ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి బానోత్ రాంసింగ్. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు గొగ్గేల పాపారావు. ఏఐకేఎంఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ రాంచంద్రు. ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కె భాస్కర్ రెడ్డి. జాటోత్ బిక్షపతి. హెచ్చు యాకయ్య. కొదుమూరి వీరభద్రం. పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకులు అరేం కోటమ్మ. ఎస్ కవిత. పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్. పి వై ఎల్ జిల్లా నాయకులు దారవత్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారికి బంగారు ఉత్సవమూర్తుల కిరీటం బహుకరణ.



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి దాత సుమారు 1,40,000/- విలువైన 14 గ్రాముల బంగారు ఉత్సవ మూర్తుల కిరీటాన్ని ఆదివారం బహూకరించారు. ఏలూరు కి చెందిన కూచి కృష్ణమూర్తి శర్మ ఆలయ కార్యాలయంలో దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తికి అందించారు. దీన్ని స్వామివారి సేవలకు వినియోగించాలని దాతలు కోరారు. అనంతరం దాతల కి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి ఆదివారం నాడు తణుకు వాస్తవ్యుల పాతూరి వెంకట సత్య విశ్వనాథ్ కుమార్ 1,00,000/-రూపాయలు ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం సూపర్నెంట్ కె.వి. డి. ప్రసాదు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# నా బిడ్డను కాపాడండి సీఎం సారూ...

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న నాగచైతన్య
- చికిత్సకు ప్రభుత్వం సహకరించాలంటూ తల్లి సుమలత వేడుకోలు



**సుండుపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమారుడు నాగచైతన్య(15)సం కి మెరుగైన వైద్యం అందించి కాపాడాలని తల్లి బోనంశెట్టి సుమలత కూటమి ప్రభుత్వాన్ని వేడుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే.. సుండుపల్లె మండల పరిధిలోని దిన్నెమీద బలిజపల్లి గ్రామానికి చెందిన బోనం శెట్టి నాగచైతన్య ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పది రోజుల క్రితం తీవ్ర జ్వరం రావడంతో రాయచోటిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చూపించారు. జ్వరం తగ్గకుండా తీవ్రమైన కడుపునొప్పి రావడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు వేలూరు సి ఎం సి కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అక్కడ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఇతనికి బోన్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధిగా నిర్ధారించారు. చికిత్స కోసం దాదాపు 60 లక్షల వరకు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఎటు తోచని దీనస్థితితో కుప్పకూలిపోయారు. తన భర్త జీవనోపాధి కోసం కువైట్ దేశంలో పని చేసుకుంటూ జీవనాన్ని నెట్టుకొస్తున్నాడని, తమ బిడ్డకు ఈ వింత వ్యాధి రావడంతో ఏం చేయాలో తమకు దిక్కుతోచలేదని ఆమె తమ బాధలను చెప్పుకుంటూ కుమిలిపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు తమ బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టాలని ఆమె ప్రాధేయపడ్డారు. దాతలు కూడా ముందుకు వచ్చి తమ బిడ్డ వైద్యానికి సహాయం చేయాలని ఆమె వేడుకుంటున్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో సీతాఫలాల హడావిడి.

- గుట్టల సిరులు రైతుల బుట్టలలో కాసుల పంట.
- ప్రకృతి ప్రసాదం,పచ్చని గుట్టల వరప్రసాదం సీతాఫలం.

**జనసముద్రం న్యూస్ 14 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండల కేంద్రం ఈ సీజన్లో మొత్తం సీతాఫలాల వాసనతో కమ్ముకుంది. చుట్టుపక్కల గ్రామాల రైతులు పర్వత గుట్టల నుండి సేకరించిన ఈ రసభరిత పండ్లను బుట్టల్లో పెట్టుకుని మండల కేంద్రానికి వచ్చి విక్రయిస్తున్నారు. వర్షాకాలం మొదలైనప్పటి నుండి గుట్టలపై విస్తారంగా కాసిన సీతాఫలాలు, ఇప్పుడిప్పుడే రైతుల బుట్టలలో నింపుకుని మార్కెట్కి వస్తున్నాయి. ఎలాంటి ఎరువులు, మందులు వాడకుండా సహజ సిద్ధంగా పండిన ఈ పండ్లు రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతున్నాయి. పెద్ద ఎత్తున సాగు



లేకపోయినా, గుట్టలపై సహజంగా పుట్టే ఈ పండ్లు రైతు కుటుంబాలకు చిన్నదైన స్థిరమైన ఆదాయం అందిస్తున్నాయి.ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎల్కతుర్తి కేంద్రం సీతాఫలాల సందడి.. తక్కువ ధరలోనే రసభరితమైన పండ్లు లభిస్తుండటంతో స్థానిక ప్రజలు మాత్రమే కాకుండా సమీప గ్రామాల వారు కూడా విస్తారంగా కొనుగోలు చేస్తున్నారు. “ఇంత రుచికరమైన సీతాఫలం దొరకడం చాలా అరుదు” అని కొనుగోలుదారులు చెబుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్ళే వాహనదారులు, గ్రామస్తులు మాత్రమే కాకుండా, వరంగల్, హన్మకొండ, హుజురాబాద్, సిద్దిపేట వంటి ప్రాంతాలకు వెళ్ళే వారుకూడా ఈ సీతాఫలాలను బల్క్లో కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. సహజమైన రుచి, నిల్వ ఉండే గుణం కారణంగా డిమాండ్ పెరుగుతోంది.ఈ సీతాఫలాలు తిన్నవాళ్లు మళ్లీ మళ్లీ వచ్చి కొనుక్కుపోతున్నారు. గుట్టలపై సహజంగా పండినవే కావడం వల్ల రుచి వేరుగా ఉంటుంది. మార్కెట్లో పెట్టగానే అమ్ముడైపోతున్నాయి” అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి ఇచ్చిన వరప్రసాదాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులు చిన్నతరహా ఆదాయం సంపాదిస్తుంటే, వినియోగదారులు స్వచ్ఛమైన పండ్లను తినే అదృష్టం పొందుతున్నారు. ఈ విధంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఈ సీజన్లో సీతాఫలాల సందడిగా ఉందని రైతులు ప్రజలు తెలియచేస్తున్నారు.

# అన్నమయ్య జిల్లా కొత్త కలెక్టర్ గా నిశాంత్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 14**
అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా నిశాంత్ కుమార్ బాధ్యతలు స్వీకరించాడు అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్గా నిశాంత్ కుమార్ కు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతించారు. వీరభద్ర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు కలెక్టర్కు శ్రద్ధతో స్వాగతం పలికారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఇతర జిల్లా స్థాయి అధికారులు పుష్పగుచ్చాలతో కలెక్టర్కు హృదయపూర్వకంగా స్వాగతం అందించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం, జిల్లా అభివృద్ధిపై సమగ్రంగా చర్చించేందుకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పురోగతి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారం పై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

# కొత్తపుల్లారెడ్డిగూడెంలో పిడుగుపడి యువకుడు మృతి



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 14**
పిడుగు పడి యువకుడు మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని కొత్త పుల్లారెడ్డి గూడెం(కెపి గూడెం) లో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కొత్త పుల్లారెడ్డి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (45) తన కందిపొలంలో కలుపు తీసేందుకు వెళ్ళగా ఆ సమయంలో పిడుగు పడి అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. ఉదయం పొలానికి వెళ్లిన తన అన్న రాత్రి అయినా తిరిగి రాకపోయేసరికి తమ్ముడు వెళ్లి చూడగా అప్పటికే పొలంలో చనిపోయి ఉన్నాడు. శ్రీను నాయక్ కు భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. ఇంటి పెద్ద దిక్కు చనిపోవటం తో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# శ్రీవారి క్షేత్రంలో నేడు కృష్ణాష్టమి సందర్భంగా నిత్యార్జిత కల్యాణాలు ,ఆర్జిత సేవలు రద్దు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారక తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నేడు అంగరంగ వైభవంగా



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేడు ఆలయంలో స్వామివారికి నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. రేపు సాయంత్రం క్షేత్రంలో ఉట్టి పండగ, స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు గమనించగలరు.

# మన ఓటు మనమే వేసుకొని రాజ్యాధికారానికి రావాలి

- పూస నర్సింహ బెస్త (ప్రధాన కార్యదర్శి,తెలంగాణ గంగతెపోస్తవ కమిటీ,తెలంగాణ)
- చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లు
- ఎం.అరుణ్ కుమార్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.14) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**





ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 231వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా పూస నర్సింహ బెస్త (ప్రధాన కార్యదర్శి,తెలంగాణ గంగతెపోస్తవ కమిటీ,తెలంగాణ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.నర్సింహ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యం వల్లే ఈరోజు బడుగు బలహీనమైన ఆటడుగు వర్గాల్లో జీవితంలో నింపి భారత రాజ్యంగా అని తెలియజేసారు.భరత దేశ సంపదను జనభ నిష్పతి ప్రకారం పంచాల్సిన బాద్యత కేంద్రం రాష్ట్రం ప్రభుత్వం పైనా ఉంది.85% శాతం ఉన్న మనం 15% శాతం ఉన్న అగ్రవర్ణాలకి ఓట్లు వేసి వాలని కుర్చీలో కూర్చో పెడుతున్నము.మన ఓటు మనమే వేసుకొని రాజ్యాధికారానికి రావాలని పిలుపునిచ్చారు.అయన ఆశయాలు అంధరు ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉంది అని తెలియజేస్తుంది.ప్రబుద్ధ భారత ఇంటర్నేషనల్ వారికీ,ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికి ధన్యవాదాలు చెప్పారు.10 సెప్టెంబర్ 1985 రోజు చాకలి ఐలమ్మ స్వర్గస్తులైనారు.నేటికీ వారి 40వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించటం జరిగింది.ఈ సందర్భంగా మీసాల అరుణ్ కుమార్ మాట్లాడుతూ వారి జీవిత చరిత్ర తెలియజేసారు.ఈ రోజు సూక్తి లలిత్ చెప్పారు :మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి నేను సంఘం యొక్క పురోగతిని కొలుస్తాను. మహిళల సహకారం లేకుండా ఐక్యత అర్థరహితం. చదువుకున్న మహిళలు లేకుండా విద్య ఫలించదు మరియు మహిళల బలం లేకుండా ఆందోళన అసంపూర్ణంగా ఉంటుంది. అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మేకల దాసు(అంబెడ్కర్ సంఘం, ఘట్కేసర్), కే.నర్సింగ్ రావు, గుండ్ల ఆంజనేయులు గౌడ్, వూట్కూరి అశోక్ గౌడ్, తాల్కా రాములు, కడప రవి,మీసాల రాజేష్ కుమార్,జగదీష్,గణేష్ గౌడ్, ఈ.విష్ణు, డి.భరత్, జి ప్రవీణ్, జె అఖిల్,డి శివ కృష్ణ, యాకేష్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.14) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 13వ వారం జానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమడుగు మాజీ ఉపసర్పంచ్ కనకబోయిన గోపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జానమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని,అంబేద్కర్ తన యొక్క జానంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సబండ వర్గాల ప్రజలకు మేలు జరిగేవిందంగా రచించారని అన్నారు. కొండమడుగు యువత ఇటివంటి మంచి కార్యక్రమంలో అధికంగా పాల్గొని మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ప్రజలందరూ ఈ జానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కొండమడుగు ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు,మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి,మాజీ ఎంపిటిసి దేశం ముత్యాలు గౌడ్,ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండల మాజీ అధ్యక్షులు చిన్నగల్ల అశోక్,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ బుశపాక మల్లెశ్,దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు మంద శ్రీశైలం,మాజీ వార్డు సభ్యులు కడెం పాండురంగం, గ్రామ పెద్దలు ఎర్కలి బిక్షపతి గౌడ్,పెంటబోయిన పెంటయ్య,ప్రజా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్,పొన్న మహేష్,పద్మ వెంకటేష్ ఎంఆర్పిఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మంద అశోక్,గోపి లక్ష్మణ్,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మంద ఉప్పలయ్య,చిన్నగల్ల లక్ష్మీ నారాయణ,కాడిగల్ల భూపాల్, మంద మాధవవులు,ఎంఆర్పిఎస్ నాయకులు మంద భాస్కర్, శవగల్ల రాజు, శివగల్ల ధన్ రాజు,మోల్గరం భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ భృతి పై కార్యచరణ రూపొందించండి

- బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.14) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీ ప్రకారం ఆరు మాసాలలోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ నిరుద్యోగ భృతి.(4000 వేలు) అవసరమయ్యే కార్యాచరణ రూపొందించాలని బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి కోరారు.విద్య వైద్య రంగాల్లో కలిపి దాదాపుగా 40 వేల పోస్టులు ఖాళీలు న్నాయని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల యూనివర్సిటీ ఉపాధ్యాయులు అధ్యాపకులు బోధనేతర సిబ్బంది ఆస్పత్రిలో పోస్టులు ఖాళీ ఉండటం వల్ల, ఈ రంగాల్లో తీవ్ర సంక్షోభంలోకి నేట్టపడ్డాయని అన్నారు. రోజురోజుకు నిరుద్యోగ యువత వయస్సు పెరిగిపోతున్నది ఇంటికి వెళ్ళ లేక హైదరాబాద్ లో ఉండలేక పెండ్లిలు చేసుకోలేక చదువుపై మమకారం చంపుకోలేక జీవనరణ సమస్య ఎదుర్కొ%శీ%టున్నది.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై తెలంగాణ నిరుద్యోగులు ఆగ్రహం చూపిస్తే, రాష్ట్రంలో ఆ పార్టీ పత్త ఉండదు కాబట్టి, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి.లేకుంటే తగిన గుణపాఠం చెల్లించక తప్పదు.గత కెసిఆర్ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు పెట్టిన పరీక్షలకు ఫలితాలు ఇచ్చారు.తప్ప అంతకుమించి ఒరగ బేట్టిందేమి లేదని నిరుద్యోగ యువకులు గగ్గోలు పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కాలయాపనలు, కాంగ్రెస్ పార్టీ అంటేనే కమిటీలు అని పాపం వారికి ఆలస్యంగా అర్థమైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవసరం ఉంటే నిరుద్యోగులతో బస్సు యాత్ర చేయిస్తారు. నోటిఫికేషన్ల పై కేసులు వేయిస్తారు.దొంగ హామీలు ఇస్తారు. వాటిని నమ్మించడానికి ఢిల్లీ నాయకులను గల్లికి తీసుకొస్తారు.అధికారంలోకి వచ్చినాక ఉద్యోగులని అడిగితే మాత్రం కేసులు పెట్టి వేధిస్తున్నారు.గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులను ఉద్దేశించి మీకు ఉద్యోగాలు రావాలి అంటే,ముగ్గురి కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావు ఉద్యోగాలు ఊడబీకాలని ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చారు.ఇప్పుడు తాను మూడు పదవులు (ముఖ్యమంత్రి,విద్యాశాఖ హోం మంత్రి) అనుభవిస్తూ నిరుద్యోగులు నీచక్కగా చూస్తున్నాడు. ఉద్యోగాలు లేక బక్కదిక్క నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.

# యార్లగడ్డ డిమాండ్ మేరకు ప్రభుత్వ భూముల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**గన్నవరం : నియోజవర్గం జన సముద్రం న్యూస్**




ఎట్టకేలకు విజయవాడ రూరల్ మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికార యంత్రాంగం స్పందించింది. గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండల పరిధిలోని తొమ్మిది గ్రామాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పరిరక్షించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు డిమాండ్ మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా స్పందించి ప్రభుత్వభూముల ఆక్రమణల నిగ్గు తెల్చేందుకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. గత నెలలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష మండలి సమావేశంలో ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలంలో గల తొమ్మిది గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యాయని లేఅవుట్లలోని కామన్ సైట్లను సైతం ఆక్రమించిన ఆక్రమణదారులు క్రయ విక్రయలు చేస్తూ అక్రమంగా డబ్బు గడిస్తున్నారని ఆరోపించారు. ఈ తొమ్మిది గ్రామాల్లోని లేఔట్లలో ఎక్కడా కామన్ సైట్ కనిపించడం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఈ సమావేశంలో యార్లగడ్డ వెంకట్రావు అధికారులను కోరారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలవుతున్నాయని ఇప్పటికైనా వాటిని పరిరక్షించేందుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. యార్లగడ్డ విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మంచి విషయాన్ని ప్రస్తావించారని కితాబిచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు విజయవాడ ఆర్డిఓ, ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి, విజయవాడ రూరల్ మండలం తాసిల్దార్, ఎంపీడీవో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో కమిటీని ఏర్పాటు చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇల్లక్య ఉత్తర్వులు జారీ చేశారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించి కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ లకు యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జన సముద్రం న్యూస్, కోహెడ ,సెప్టెంబర్ 14:( కోహెడ ప్రసాదరావు)**



లైసెన్సుడ్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హేమావతి తెలిపారు. లైసెన్సుడ్ సర్వేయర్ల కోసం ఎంపిక చేసి రెండు నెలల శిక్షణ అనంతరం ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్వేయర్లుగా శిక్షణను పొందిన అభ్యర్థులకు పరీక్ష నిర్వహించారు. కాగా ఈ పరీక్షా కేంద్రం ను జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, లైసెన్సెడ్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహించిన పరీక్షలో 31 మంది అప్లై చేసుకోగా 31 మంది హాజరు, మధ్యాహ్నం సెషన్ 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించిన పరీక్షలో 52 మంది అప్లై చేసుకోగా 51 మంది హాజరయ్యారని 1 గైర్హాజరు అయ్యారని ఈ సప్లిమెంటరీ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే ల్యాండ్ వినయ్ కుమార్, డిఆర్ఓ నాగరాజమ్మ, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజకీయ కురువృద్ధుడు కర్ర శ్రీహరి ఆకస్మిక మరణం

- పలువురు ప్రముఖుల నివాళులు
- అంతిమయాత్రలో వేలాదిమంది అభిమానులు

**జనసముద్రం న్యూస్, కోహెడ, సెప్టెంబర్ 14:(కోహెడ ప్రసాదరావు)**





సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన రాజకీయ కురువృద్ధుడు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి శనివారం రాత్రి ఆసుపత్రుల మృతి చెందారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పాటు జిల్లా,రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఈయన ఆకస్మిక మరణం పట్ల పలువురు ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు.గ్రామ సర్పంచ్ గా, జడ్పిటిసి ఎంపీపీ సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తదితర పదవులను నిర్వహించిన ఈయన ఈ ప్రాంతంలో ప్రజల అభిమానాన్ని చురగొన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీలోను ఆ తర్వాత భారతీయ జనతా పార్టీ లోను పనిచేసే, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో ఆరంభం నుండి పనిచేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేసిన ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి కార్యదర్శిగా పదవీ బాధ్యతలు అప్పగించారు. 83 సంవత్సరముల వయస్సు ఉన్న నవ యువకుడిలా అన్ని సమావేశాలకు హాజరవుతూ ఉండేవారు. గ్రామాల్లోని తన అభిమానుల గృహాల్లో జరిగే కార్యక్రమాలకు పిలిచిందే తడువుగా వెళ్లి పలకరించేవారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని కనీసం పాతికమంది పేర్లను గుర్తుపెట్టుకుని పిలుస్తూ ఆప్యాయంగా పలకరించే వారన్న గుర్తింపు పొందారు. గత వారం రోజుల క్రితం అకస్మాత్తుగా గుండెజబ్బుతో బాధపడుతూ ఆసుపత్రిలో స్టంట్ వేయడంలో విఫలం కావడంతో హైదరాబాదులోని ఏఐజి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందడంతో ఆదివారం స్వగ్రామమైన శనిగరంకు ఆయన మృతదేహాన్ని తీసుకొని వచ్చారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతదేహానికి నివాళులర్పించి, ఆయన భార్య కుమారులను ఓదార్చారు. కర్ర శ్రీహరి ప్రతిపట్ల ప్రగాఢసంతాపం వ్యక్తం చేశారు. ధర్మపురి శాసనసభ్యులు అట్లూరి లక్ష్మణరావు, మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు హరీష్ రావు, మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్, గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, పుట్ట మధు తదితరులు సందర్శించి, నివాళు లర్పించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు గ్రామస్తులు వేలాదిమంది తరలివచ్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి పోలీస్ ఏఎస్ఐ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు.

- ఎల్కతుర్తి పోలీస్ ఏఎస్ఐ ఉబేదుల్లా ఆధ్వర్యంలో.

**జనసముద్రం న్యూస్ 14 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండలం సూరారం పెట్రోల్ పంపు వద్ద ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ ఉభేదుల్లా ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ప్రజా రక్షణ దృష్ట్యా పత్రాలు లేని వాహనాలు,లైసెన్స్ లేని డ్రైవర్లు, అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించరు .ఈ సందర్భంగా ఎఎస్ఐ ఉభేదుల్లా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నాం. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే తమకూ,సమాజానికీ భద్రత ఉంటుంది అని తెలిపారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితురాలికి అండగా నిలిచిన ఎమ్మెల్యే.

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన మత్స్యకారులు.



మండలంలోని వెంకటనారాయణపురం గ్రామానికి చెందిన తులసింగారి. రావమ్మ ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురై వస్తువులు నగదు దగ్ధం అయ్యాయి. గ్రామ ప్రజల మండల టిడిపి నాయకులు ఆవులు వాసు. బెజవాడ వంశీకృష్ణ. అడపాల శ్రీధర్ రెడ్డి. చొరవతో మీడియాలో వచ్చిన వార్తలకు స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెంటనే స్పందించి బాధితురాలికి తానున్నానని ధైర్యం కల్పించే తక్షణమే 25 వేల రూపాయలు నగదును అందజేశారు. ఆమె రావమా వికలాంగురాలు అనారోగ్యం సరేలేనందున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేస్తానని చెప్పినట్లు సమాచారం ఎమ్మెల్యే స్వయంగా ఈ సాయం చేయడం వల్ల టిడిపి మత్స్యకార నాయకులు కార్యకర్తలు తులసంగారి రావమ్మ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# సేవాగుణం లేకపోతే... ఎంత సంపాదించినా జీవితం వ్యర్థం

- సాటి మనిషి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సాయం చేసినప్పుడే మానవ జీవితానికి సార్ధకత .
- నిస్వార్థ సమాజ సేవకుడు జయన్న.
- అనారోగ్య బాధితుడిని పరామర్శ.
- రూ,30,000లు వేల రూపాయలు ఆర్థిక సహాయం
- వితరణ దాతల సేవలు దైవంతో సమానం.
- సమాజ సేవకుడికి బాధితుడు కృతజ్ఞతలు.

కుందుర్పి , సెప్టెంబర్, 15, జనసముద్రం

సమాజంలో సేవాగుణం లేకపోతే , ఎంత సంపాదించినా వ్యక్తి జీవితం వ్యర్థమని, ఆ దిశగా ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవాలని, నిస్వార్థ సమాజ సేవకుడు ,ఎర్రగుంట గ్రామ వాసి ,జయన్న పిలుపునిచ్చారు. శనివారం మండలం యర్రగుంట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. క్రమంలోనే ఉన్నదంతా చికిత్స కోసం డబ్బు అంతయు ఖర్చు చేసుకున్నారు.తన సొంత గ్రామానికి చెందిన యువకుడు, బంధువు ఆపదలో ఉన్న విషయం తెలుసుకున్నారు.కాగా గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్, టి.జయన్న తన వంతు సహాయంగా ఇరువై వేల రూపాయలును , మిత్రుడు మంజునాథ్ కానిస్టేబుల్, ఐదువేల రూపాయలు , ఇతర దాతలు సహకారంతో కొంత అమౌంట్ ను పోగు చేసి మెత్తం రూ,30,000,లు రూపాయలు బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. అదేవిధంగా ఇంకా కొన్ని రోజుల తర్వాత ఇంకా రూ,20,000లు రూపాయలును అమౌంట్ ఆర్థిక సహాయం చేస్తానని తెలిపి, తన ఉదార స్వభావంను చాటుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు. సమాజంలో సాటి వ్యక్తి ఇబ్బంది పడుతూ అనారోగ్యానికి గురి అయితే అలాంటి వ్యక్తులకు సహాయం చేసినప్పుడే మానవ జీవితానికి సార్ధకత కలదని వివరించారు. సేవ చేయాలనే సంకల్పాన్ని ఒక వరంగా భావిస్తున్నానని చెప్పారు.భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధంగా ఉంటానని ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుడు హనుమంతరాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆపదలో ఉన్న సమయంలో తనకు వితరణ దాతలు చేసిన సహాయ సేవలు దైవంతో సమానమని, ఈది సేవలను మరువలేని అని ప్రశంసించారు . తనను ఆర్థికపరంగా ఆదుకున్న వారికి పేరు పేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివలింగప్ప ,మాజీ సర్పంచ్, రుద్రముని, వన్నూరస్వామి, ఓబయ్య,సురేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ,జయచంద్ర, అర్, యం,పి, ఓబయ్య, సురేష్, ఫోటోగ్రాఫర్ ,సందీప్, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి , గౌతమ్ నగర్ కార్పొరేటర్ మాకొద్దు...

- వెంటనే సమస్య పరిష్కరించకుంటే, నాయకుల ఇంటిని ముట్టడిస్తాం.... కాలనీ వాసుల హెచ్చరిక..
- మురుగులో మేము, బంగ్లాలో మీరా ...
- మురుగు నీళ్లతో రోగాల బారిన పడ్డ, ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి స్పందించడా.
- అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న కార్పొరేటర్, ఎమ్మెల్యే డౌన్ డౌన్ : మీర్జాలగూడ చిన్మయ మార్గ్ కాలనీ వాసులు...

మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 15

మల్కాజిగిరి ఎమ్మెల్యే , గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్, కార్పొరేటర్ భర్త తమ కాలనీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆదివారం రోడ్డుపై నిరసనకు దిగిన కాలనీవాసులు. వివరాల్లోకి వెళ్తే మల్కాజ్గిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ చిన్మయ మార్గ్ , రాజా నగర్, వెంకటాద్రి నగర్ తో చుట్టుపక్కల కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా వర్షపు నీరు, మురుగునీరుతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని, సదరు విషయాన్ని లెక్కకు లేనన్నిసార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్న ఏ ఒక్క నాథుడు తమని పట్టించుకున్న దాఖలాలే లేవని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రస్తుతం కార్పొరేటర్ గా ఉన్న మేకల సునీత రాము యాదవ్ భర్త మేకల రాము యాదవ్ ఎలక్షన్ల ముందు తమ కాలనీలో సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం కోసం రోడ్లు ఆకమించి ఉన్న కట్టడాలపై చర్యలు తీసుకొని, రోడ్లు విస్తరించి తమ సమస్యను పరిష్కరిస్తారని తనకు ఎలక్షన్లో ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడ్డ వ్యక్తి రాము యాదవ్ ఈరోజు ఒక నరరూపరాక్షసుడిలా తమను నయవంచనకు గురి చేస్తూ మానసిక శోభకు గురి చేస్తున్న వ్యక్తి రాము యాదవ్ అని కాలనీవాసులు మండిపడ్డారు. హుడా మాస్టర్ ప్లాన్ ప్రకారం 66 అడుగులు ఉండవలసిన రోడ్డు పదిహేను అడుగులు ఉండడంతో కాలనీలోని ప్రజలు కాలనీలోకి ఏదైనా అత్యవసరంలో అంబులెన్స్ రావాలన్న, అగ్నిమాపిక వాహనం రావాలన్న , చివరికి టాక్సీ కారులు రావాలన్నా ససేమెరా అనడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని అన్నారు. వర్షాలు పడ్డప్పుడల్లా ఎగువ ప్రాంతం నుండి వర్దల్లా మురుగునీరు తమ కాలనీలకు, ఇళ్లల్లోకి చేరడంతో కాలనీ అంతా మురుగుతో తమ జీవితం అస్తవ్యస్తానికి గురి అవుతుందని, కాలనీలోని ఎంతోమంది రోగాల బారిన పడి ఆసుపత్రిల చుట్టూ చెక్కర్లు కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని , ఎంతోమంది వర్షం నీటిలో అదుపుతప్పి కింద పడి గాయాల పాలు అయ్యారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఇంత పెద్ద సమస్య ఉంటే సమస్యలు తీర్చమని తమకు ఎలక్షన్లో వాగ్దానం చేసిన కార్పొరేటర్, కార్పొరేటర్ భర్త చుట్టూ చెప్పులు అరిగేటట్టు తిరిగిన తమ మాటలను పెడచెవిన పెట్టి, కాలనీలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్న వారికి వత్తాసు పలికి కాలనీలోని రోడ్ ని ఇంకా అధ్వానంగా మార్చారు అని, తమ కాలనీకి ఏమాత్రం లాభం చేయని బాక్స్ డ్రైనేజ్ పేరిట కేవలం కమిషన్ల కోసం రెండు కోట్ల రూపాయల మేర పనులు మురుగునీటిలో కలిపిన పన్నీరు వలె అయిందని కాలనీవాసులు వాపోయారు. తమ కాలనీ పై ఇంత కక్ష పెంచుకున్న కార్పొరేటర్ భర్త కావాలనే కాలనీవాసులను మనోవేదనకు గురి చేస్తున్నారని, ఇక అతను చేస్తున్న ఆగడాలకు చెక్ పెట్టాలని ఆలోచనతో ఆదివారం కాలనీవాసులు స్వచ్ఛందంగా ప్లకార్డులు పట్టుకొని తమ కాలనీ నుండి పాదయాత్రగా వెంకటేశ్వర స్వామి గుడి వద్ద రాజీవ్ గాంధీ విగ్రహం వద్దకు చేరి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని సంధ్య , ఉమామహేశ్వరి, శోభ, కొమరమ్మ, మధు నాయుడు, కరుణాకర్, బాలుజీ నాయక్, వెంకటేష్ , అవినాష్ పుడి, విద్య , మహాలక్ష్మి , జంగాల శ్రీరామ్ యాదవ్ లు మాట్లాడుతూ తమ కాలనీలోని ఉన్న సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలంటే రోడ్డు విస్తరణ ఒక్కటే దానికి మార్గమని , రోడ్డు విస్తరణ జరిగితే వాహనాలు సజావుగా పోవడమే కాకుండా, పెద్ద పెద్ద పైప్లైన్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు మురుగ నీరు, కాలనీలో ఆగకుండా చేయవచ్చని అన్నారు. ఇది కాకుండా కాలనీలోని కొంతమందిని అడ్డుపెట్టుకొని కార్పొరేటర్ భర్త రాము యాదవ్ తమను మనోవేదనకు గురి చేస్తూ రాజకీయాలు చేయడం తగదని అన్నారు . ఇప్పటికైనా కార్పొరేటర్, కార్పొరేటర్ భర్త తమ కాలనీ సమస్య తీర్చకుంటే తమ పోరాటాన్ని ఉధృతం చేస్తూ మల్కాజ్గిరి చౌరస్తాలో నిరవధిక దీక్షలు చేపడతామని, అప్పుడు కూడా స్పందించకుంటే ఆమరణ దీక్ష చేస్తానని కాలనీ వ్యవస్థాపకుడు స్వాతంత్ర సమరయోధుని కుమారుడు జంగాల శ్రీరామ్ యాదవ్ మీడియా సాక్షిగా కార్పొరేటర్, ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి కి సవాల్ విసిరారు.






# పేదలకు సేవలు అందించడంలోనే ఆత్మ సంతృప్తి

- ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల.సురేష్...

పేద ప్రజలకు సేవలు అందించడంలోనే ఆత్మ సంతృప్తి ఉంటుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం నాడు వింజమూరులోని మాశిలామణి చిన్నపిల్లల ప్రైవేట్ హాస్పిటల్ ను సందర్శించారు. వింజమూరులో జిల్లా విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ కె మాశిలామణి ఆధ్వర్యంలో నడుస్తున్న చిన్నపిల్లల ప్రైవేట్ జనరల్ ఆసుపత్రి చిన్నారుల పాలిట వరప్రసాదిని అని ప్రశంసించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.పచ్చదనమును పెంపొందించే ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న పిల్లలకు నామమాత్రపు ఖర్చులతో ఉన్నతమైన వైద్యసేవలు అందిస్తున్న మాశిలామణిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.పట్టణ ప్రాంతంగా ఉన్న వింజమూరులో కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడానికి గానూ జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కిమ్స్ విభాగాన్ని హాస్పిటల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన అమృత హస్తములతో ప్రారంభించారు.మెట్ట ప్రాంతమైన వింజమూరులో పసిపిల్లలకు ప్రాణదాతగా నిలుస్తున్న డాక్టర్ మాశిలామణి సేవలు అజరామరం అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు.ఈ క్రమంలో ఆసుపత్రి యాజమాన్యం,సిబ్బంది ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి,సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి,కోడూరు నాగిరెడ్డి,కటకం ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యుటిఎఫ్ రణభేరి యాత్రను జయప్రదం చేయాలి

సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలు ప్రజలకు అందడానికి వారధులైన ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరించిందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ రణభేరి పోస్టర్ ను ఆవిష్కరిస్తూ కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో నష్టపోయారు అన్నారు.ఈ ప్రభుత్వం సైతం ఏర్పడి 14 నెలలు పూర్తయినా పిఆర్సీ,డి ఏ,ఐ ఆర్ తదితర సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అలాగే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 17వ తేదీన వింజమూరులో చేపట్టే రణభేరి ప్రచార యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చెంచలబాబు, వెంకటేశ్వర్లు రెడ్డి,వీరాంజనేయులు పరమేశ్వరరావు,మాల్యాద్రి, మీరావలి, నాగేశ్వరరావు, సుబ్బారావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.




# సోమశిల జలాలు వృధా కాకుండా చూడాలి

- వై కా పా కన్వీనర్ రఘు

సోమశిల జలాశయం నిండుకుండలా ఉన్నదని ఈ నీటిని వృదగా సముద్రానికి వదలకుండా అధికారులు ప్రజాప్రతినిధులు పరిశీలించి కావలి కాలువ నుండి నీటిని విడుదల చేసి కావలిప్రాంత చెరువులకు ఈ నీటిని నింపేలా చూడాలని బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు అన్నారు ఆదివారం ఆయన సోమశిల జలాల విషయం గురించి మాట్లాడుతూ కావలి కాలువ ద్వారా సోమశిల జలాలను దగదర్తి బోగోలు కావలి మండలాల పరిధిలోని డి ఎం ఛానల్ పరిధిలో వచ్చే చెరువులకు నీటిని విడుదల చేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు సరైన చర్యలు చేపట్టి సోమశిల జలాలు వృధా కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉన్నదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు కావలి నియోజకవర్గం లో చెరువులన్నీ ఖాళీగా ఉన్నాయని ఈ నీటిని వినియోగించి చెరువులకు నింపడం వల్ల ఈ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అన్నారు



# సిఐటీయు ఆధ్వర్యంలో భవనిర్మాణ కార్మికుల మండల మహాసభ...

మర్రిపాడు మండల కేంద్రం సుందరయ్య భవనం లో భవన నిర్మాణ కార్మికుల మండల మహాసభ సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి భత్తల రత్నయ్య మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని , కార్మికులకు పని కల్పించాలని, ఇసుక ఉచితంగా అందజేయాలని కార్మికుడు పని చస్తే ప్రదేశంలో ప్రమాదవశాత్తు ఒకవేళ మృతి చెందితే మృతి చెందిన కార్మికుడికి ఎక్స్ గ్రేసియ 10 లక్షలు ఇవ్వాలని కార్మిక శాఖలో ఉన్న డబ్బు కార్మికులకే ఇవ్వాలి. గత ప్రభుత్వం కార్మికులకు అన్యాయం జరిగిందనీ ఉన్న సంక్షేమ పథకాలన్నీ రద్దుచేసి ఏ ఒక్క పథకం కూడా అందకుండా చేసింది. ఇప్పట్లో ఉన్న ప్రభుత్వం కార్మికుల పక్షాన నిమ్మకు నీరురెత్తినట్టు వ్యవహరిస్తుందని. గతంలో ఉన్న సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ క్లెయిమ్స్ అన్ని ఇవ్వాలని,డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం నాయకులు మూలి వెంగయ్య మాట్లాడుతూ. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రతి కార్మికుని ఆదుకోవాలని ప్రతి గ్రామంలో వ్యవసాయ రైతులు కూలీ రైతులు అందరూ కార్మికులే వ్యవసాయం లేక అందరూ పొట్ట చేత పట్టుకొని వలసలు పోయే పరిస్థితి ఏర్పడింది భవన నిర్మాణ కార్మికులు చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రహమతుల్లా, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూల లింగయ్య సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య పాల్గొన్నారు .అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బత్తల రత్నయ్య అధ్యక్షులుగా దేవుండ్ల వెంకటరమణయ్య కార్యదర్శిగా దండు జాన్సన్ , ఉపాధ్యక్షుడు డబ్బు కొట్టు వెంకటేశ్వర్లు ,సహాయ కార్యదర్శి కన్నె మరకల ప్రసాద్, కోశాధికారిగా కోలకానీ విజయకుమార్, కమిటీ సభ్యులుగా షేక్ నజీర్, బత్తల చిన్నతిరుపాలు , మన్నేపల్లి వెంకటేష్ , డబ్బు కొట్టు రమణయ్య వివిధ గ్రామాల నుంచి వచ్చిన భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుడే ఉత్తమ సమాజ నిర్మాత,

- పాన్ ఇండియా అవార్డ్ గ్రహీత గుండ్రా మనోజ్.

ఉపాధ్యాయుడే ఉత్తమ సమాజ నిర్మాత అని పాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డు గ్రహీత గుండ్రా.మనోజ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలందిస్తున్న దుత్తలూరు వాసి గుండ్రా. మనోజ్ కుమార్ కు మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు వరించింది. గురుపూజోత్సవం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని( సెప్టెంబర్ 5 ) పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ మరియు ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తెలుగు సినిహాస్యనతుడు భద్రం విశిష్ట అతిధిగా ఆదివారం గుంటూరు లోని కెన్నెడి నెక్స్ట్ జనరేషన్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాన్ ఇండియా ఎడ్యుకేషన్ అవార్డు కార్యక్రమం జరిగింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు వేల సంఖ్యలో ఈ అవార్డుకు నామినేషన్లు చేసుకోగా కేవలం 1000 మంది మాత్రమే ఎన్నికయ్యారు. ఈ అవార్డులను 2021 వ సంవత్సరం నుండి ఇస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో గుండ్రా. మనోజ్ కుమార్ కూడా అవార్డు పొందడం విశేషం. ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ “ నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయులే మంచి విద్యావంతులను తయారు చేయగలరని , జ్ఞానం మరియు అంకిత భావానికి ప్రతిరూపం ఉత్తమ గురువులేనని, ఒక్క చదువులో మాత్రమే కాక విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే విధంగా వినూత్నమైన ప్రయోగాలు , విశిష్టమైన ప్రయత్నం , పటిష్టమైన ప్రణాళికలతో అన్ని రంగాలలో విజయం సాధించే దిశగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉత్తమ గురువుల మాత్రమే ముందుంటారని , అటువంటి ఉపాధ్యాయులు మాత్రమే ఉత్తమ సమాజ నిర్మాతలు కాగలరని పేర్కొన్నారు “ . ఈ కార్యక్రమంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యావంతులు ఇస్రో శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు. అవార్డు రావడం పట్ల మనోజ్ కుమార్ ను తల్లిదండ్రులు, బంధుమిత్రులు, గ్రామస్తులు , సహచర ఉపాధ్యాయులు అభినందిస్తూ కొనియాడారు.

